నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు



# మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా బలరాం నాయక్

- తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం..
- మూడోసారి అభ్యర్థిగా బరిలోకి..!

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 08:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పార్లమెంట్ ఎన్నికల తొలి జాబితాను శుక్రవారం విడుదల చేసింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల తొలి జాబితాలో అభ్యర్థి పేరును ఏఐసీసీ ఖరారు చేసింది. మహబూబాబాద్–బల రాం నాయక్ సీనియర్ వైపే మొగ్గు చూపిన కాంగ్రెస్ అధిష్ఠానం గాంధీ కుటుంబానికి సన్నిహితుడిగా మిగతా 2లో..



## భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పాశ్చాత్య దేశాలు గౌరవిస్తున్నాయంటే మహిళల గొప్పతనమే..

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

**పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 08:** కట్టుబొట్టు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి రూపం భారతీయ మహిళలేనని వారిని ఆదర్శం గా పాచ్చాత్యా దేశాలు తీసుకుంటున్నాయంటే అది మహిళల గొప్పతనమైనని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి వారు ముఖ్యఅతులుగా హాజరై శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక స్త్రీ తల్లిలా, చెల్లిలా, సహ ధర్మచారిలా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ కుటుంబ భారాన్ని మోస్తూ, సర్వం త్యాగం చేస్తూ సమాజంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. అంతేకాకుండా బంధాలు అనుబంధాలు ఆప్యాయతలు అనురాగాలు కొనసాగుతున్నయంటే అది మహిళల గొప్పతనమేనని అన్నారు. అందుకే మహిళలను గౌరవిద్దాం, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపా మిగతా 2లో..





## శివనామస్మరణతో నల్లమల్ల శైవ క్షేత్రాలు

- ప్రధాన ఆలయాల దగ్గర భక్తి పరవశంతో ప్రత్యేక పూజలు
- పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు
- శ్రీశైల క్షేత్రానికి వేలాది వాహనాలు..
- పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం

వివరాలు 02లో..



## పాలకుర్తి సోమనాథుని దర్శించుకున్న ఝాన్సీ యశస్విని రెడ్డి

**పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 08:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి,ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం పాలకుర్తి సోమనాథుడి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
శనివారం 09, మార్చి 2024

# మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా బలరాం నాయక్

(మొదటిపేజీ తరువాయి..)

పేరున్న పోరిక బలరాం నాయక్‌కు మరోసారి మానుకోట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం దక్కింది. శుక్రవారం సాయంత్రం ఏఐసీసీ విడుదల చేసిన లోక్‌సభ అభ్యర్థుల జాబితాలో పోరిక బలరాం నాయక్‌కు చోటు దక్కింది. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బలరాం నాయక్ పేరును ఖరారు చేసింది. మానుకోట లోక్‌సభ పరిధిలో భద్రాచలం మినహా మిగతా అన్ని చోట్ల అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. దీంతో ఈ లోక్‌సభ సెగ్మెంట్‌లో పార్టీ బలంగా ఉండటంతో సహజంగా పార్టీ నేతల మధ్య టికెట్ కోసం తీవ్రమైన పోటీ కనిపించింది. అయితే చివరకు అధిష్ఠానం మాత్రం పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న సీనియర్ లీడర్ వైపే మొగ్గు చూపడం గమనార్హం. మరోసారి జాతీయ నాయకుడు బెల్లయ్య నాయక్‌కు నిరాశ ఎదురైంది.సీఎం రేవంత్ రెడ్డితో మొదట్నుంచి పోరికకు సఖ్యతగా వ్యవహరించడం కూడా ఆయనకు కలిసి వచ్చిందన్న అభిప్రాయాన్ని ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

**మూడోసారి అభ్యర్థిగా బరిలోకి..!**

పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ లోక్‌సభ నుంచి అభ్యర్థిగా మూడోసారి బరిలో నిలవనున్నారు. 2009లో తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 15వ లోక్‌సభకు పోటీచేసి భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కుంజా శ్రీనివాసరావుపై 68.957 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. 2012 అక్టోబరులో మన్మోహన్ సింగ్ మంత్రివర్గం విస్తరణలో విదేశాంగ మంత్రిగా నియమించడ్డాడు.2014, 2019లో వరుసగా ఇదే స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019లో పోరికపై టీఆర్ ఎస్ అభ్యర్థి మాలోతు కవిత విజయం సాధించారు. ప్రస్తుతం బీఆర్ ఎస్ అభ్యర్థిగా మరో మారు కవితకు అవకాశం కల్పిస్తూ ఇటీవలే ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసిన విషయం తెలిసిందే. తాజాగా బలరాం పేరును కాంగ్రెస్ ఖరారు చేయడంతో గెలుపు ఖాయంగా కనిపిస్తోంది. కవిత, బలరాం ఇద్దరు రెండోసారి తలపడనున్నారు.



## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాచ్చాత్య దేశాలు గౌరవిస్తున్నాయంటే

# అది మహిళల గొప్పతనమే..





(మొదటిపేజీ తరువాయి..)

డుకుందాం అని పిలుపునిచ్చారు.పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి మన సంస్కృతిని కనుమరుగు చేయవద్దన్నారు. అనంతరం నియోజకవర్గంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా పోలీస్ సిబ్బందికి అంగన్వాడీ టీచర్లకు, పారిశుధ్య కార్మికులకు, వివిధ హోదాల్లో ఉన్న అధికారులను సన్మానించారు.పాలకుర్తి బృందావన్ గార్డెన్ లో నిర్వహించిన మరో కార్యక్రమంలో శక్తి సూపర్ షీ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం పాలకుర్తి నుండి తొర్రూర్ వరకు మహిళలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు మహిళలతో సరదాగా సంభాషిస్తూ వారి అనుభూతిని పంచుకున్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా సీఎం రేవంత్ రెడ్డి నిలుపుతారని ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా శక్తి సూపర్ షీ అధ్యక్షురాలు ప్రశాంతి. పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్. పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ గౌడ్,





మాజీ జెడ్పిటిసి అండాలు శ్రీరామ్ రోజా సురేష్ నాయక్ క్రాంతి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### శివనామస్మరణతో

# నల్లమల్ల శైవ క్షేత్రాలు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి
(నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 8:

నల్లమల్ల శివ క్షేత్రాలలో శివనామ స్మరణంతో మారుమ్రోగింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల అలజడి మరింత పెరిగింది. ప్రధాన ఆలయాల్లో స్వామివారికి భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల్లలో వెలిసిన ఉమామహేశ్వర క్షేత్రం, అంతర్గంగా, బౌరాపురం చెరువు, శ్రీశైలం ప్రధాన ఆలయాలతో పాటు ఆయా గ్రామాలలో శివాలయాలలో స్వామివారికి గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతర్గంగా శివ క్షేత్రానికి ఐనోల్ గ్రామం నుండి రాత్రి ప్రభను విద్యుత్ అలంకరణలతో ప్రభను ఊరేగింపుగా తీసుకువెళ్తూ అంతర్గంగా స్వామివారి చెంతకు చేరుకున్నారు. పలు ఆలయాల్లో ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఉమ్మమేశ్వర క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. బౌరాపురం చెరువు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు, నల్లమల్ల చెంచులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేఐసిసి నాయకుడు వంశీచందర్ రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లమల్ల క్షేత్రం శుక్రవారం శివనామ స్మరణతో మారం రోగింది. ఎక్కడ చూసినా భక్త జన సందోహం కనపడింది. శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి వేలాదిగా వాహనాలు తరలి వెళ్లాయి. వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ రూ నియంత్రించేందుకు అచ్చంపేట డిఎస్పి శుక్రవారం రాత్రి 9 గంటల నుండి శ్రీశైలం కు వెళ్లే వాహనాలను నిలిపివేయడం జరుగుతుందని ముందస్తుగా సమాచారం ఇచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా శ్రీశైలం ప్రధాన ఘాటు రోడ్ల దగ్గర పోలీసు బలగాలను ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం సాయంత్రం వరకు నల్లమల్ల లో





ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# పాలకుర్తి సోమనాథుని దర్శించుకున్న ఝాన్సీ యశస్విని రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి,ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం పాలకుర్తి సోమనాథుడి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ అధికారులకు భక్తులకు తగు సూచనలు చేశారు.అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ మండలాల నుండి గ్రామాల నుండి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు అక్కడికి వచ్చిన ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల ఇంచార్జి గంజి ప్రసాదరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నల్లమల్లలో బౌరమ్మ జాతర భ్రమరాంభ, మల్లికార్జున స్వామి కళ్యాణం





- పాల్గోన్న ఏమ్మేల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు
- ఏఐసీసీ కార్యదర్శి వంశీచందర్ రెడ్డి దంపతులు
- ఏడాది వరకు దేవాలయం అభివృద్ధికి కృషి..

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్, మార్చి 8:**

తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలోని భౌరాపూర్ భ్రమరాంభ దేవాలయం లో శుక్రవారం భ్రమరాంభ, మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణం. ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ దంపతులు, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి,మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థీ చల్ల వంశీచందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ ఉత్సవ భాగంలో అచ్చంపేట శాసనసభ్యులు దంపతులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అమ్రాబాద్ జెడ్పిటిసి సభ్యురాలు డాక్టర్ చిక్కుడు అనురాధ అమ్మవారి తరపున ప్రతినిత్యం వహిస్తూ అదేవిధంగా ఏఐసీసీ కార్యదర్శి దంపతులు చల్లా వంశీ చందర్ రెడ్డి చల్ల ఆశ్లేష స్వామి వారి తరఫున ప్రతినిత్యం వహిస్తూ చెంచు సాంప్రదాయాల ప్రకారం బౌరమ్మ భ్రమరాంబిక వారిని మల్లికార్జున స్వామివారి ఒకరికి ఒకరు ఎదురుకోలు ద్వారా బౌరాపూర్ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగినది ఈ కళ్యాణంలో అమ్మవారి మామగా లింగయ్య ఉంటూ అదే విధంగా స్వామి వారి తరఫున పూజారి మల్లయ్య ఆదివాసి చెంచుల సాంప్రదాయం ప్రకారం కళ్యాణం నిర్వహించడం జరిగినది. ఈ కళ్యాణంలో అమ్మవారి తరపున ప్రతినిత్యం వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ కానుకగా 50వేల 116 రూపాయలను కానుకగా ఇవ్వడం జరిగినది. అదేవిధంగా స్వామి వారి తరఫున ప్రతినిత్యం వహించిన చల్లా వంశీ చందర్ రెడ్డి పదివేల 116 రూపాయలను అమ్మవారికి కానుకగా ఇవ్వడం జరిగినది. ఐటీడీఏ అధ్వర్యంలో మన ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి చెంచు పెంటల నుండి చెంచులను బస్సుల ద్వారా బౌర పూర్‌కు తరలించారు. ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు జాతరను పర్యవేక్షణ చేస్తున్నారు.




గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బౌరాపూర్ జాతరకు వచ్చే ఐటీడీఏ పరిధిలోని చెంచులకు ఇతర భక్తులకు వారి శాఖలో పనిచేస్తున్న అధికారులను సమనయం చేస్తూ నాలుగో తరగతి ఉద్యోగులతో దాదాపు 20,000 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. చెంచుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ఏ సందర్భంగా ఎమ్మెల్యే కి అక్కడ ఉన్న చెంచులు ఐటీడీఏ పీఓ గా గ్రూప్ 1 ఆఫీసర్ ను నియమించాలని, చెంచుల జనాభా పైన సమగ్ర సర్వే చేసి కచ్చితమైన జనాభా ను గుర్తించాలాని, కృష్ణా నది లో చేపల పట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉద్యోగాల నియమకాలలో 70.శాతం రిజర్వేషన్ చెంచులకు అవకాశం కల్పించాలని, ఏజెన్సీ ఏరియా లోని ఉద్యోగాలను ఆదివాసులకే ఇచ్చే విధంగా చరువాలి చూపించాలని, జీవో నెంబర్ 3 అమలు అయ్యే విధంగా కృషి చేయాలని, త్రాగు నీరు కోసం పాత బావులను పూడిక తీత పనులు చేయాలని, అదేవిధంగా చెంచుల సమస్యపై బౌరాపురంలో చెంచు దర్బార్ నిర్వహించాలని చెంచు సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సంధ్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడారు.చెంచులు అడిగిన పనులను పరిష్కారానికి కృషి చేస్తా అని తేలిపారు. వచ్చే ఏడాది లోపు నూతన కళ్యాణ మండపం నిర్మాణం , అపాపుర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తానని తెలిపారు. వచ్చిన భక్తుల కోసం తాగునీరు, మౌలిక వసతులు కల్పించిన అధికారులను అభినందించారు. గిరిజన సంక్షేమ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి, అర్ డబ్లు ఎస్ డి ఈ హేమలత, అన్ని శాఖల అధికారులు పాల్గొని. అదేవిధంగా వివిధ శాఖల వారు ఏర్పాటుచేసిన స్టాలను ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ సందర్శించడం జరిగినది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి అత్యధిక సంఖ్యలో నల్లమల్ల అటవీ లోతట్టు ప్రాంతంలోని బౌరమ్మ మల్లికార్జున స్వామి వార కళ్యాణాన్ని విక్షించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కులను చెల్లించుకున్నారు.



## అమర్నాథ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలను సాక్షాత్తు దివ్యదర్శనం



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

న్యూ బోయిన్‌పల్లి విద్యా గణపతి దేవాలయం ప్రాంగణంలో, మహాశివరాత్రి పురస్కరించుకొని, బ్రహ్మకుమారిస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమర్నాథ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలను భక్తులకు దివ్య దర్శనార్థం ఏర్పాటు చేయడం జరిగిందని, బోయిన్పల్లి రాజయోగం మెడిటేషన్ సెంటర్ ఉమామహేశ్వరి సిస్టర్ తెలిపారు. మహాశివరాత్రినీ పురస్కరించుకుని బ్రహ్మకుమా రిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, జ్యోతిర్లింగాలను దర్శనం చేసుకోవడానికి భక్తులు తండూప తండాలుగా వచ్చి దర్శనం చేసుకున్నారు. సాక్షాత్తు జ్యోతిర్లింగాలు దర్శనం ఇచ్చే విధంగా ఏర్పాటు చేసినందుకు భక్తులకు జ్యోతిర్లింగాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. చిన్నపిల్లల కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆటపాటలను చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. మెడిటేషన్ సెంటర్లలో చెడును వదిలేసి, మంచిని స్వీకరించే సెంటర్‌ను భక్తులకు అందుబాటులో ఉంచామని తెలిపారు.



## మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన గుత్తా, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**దామరచర్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08 :**

మహా శివరాత్రి సంధ్భంగా దామరచర్ల మండలం వాడపల్లిలోని శ్రీశ్రీశ్రీ మీనాక్షి అగస్త్తేశ్వర ఆలయం, శ్రీలక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం మరియు గూడూర్ వీరభద్ర స్వామి దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గౌరవ శ్రీ.గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.



## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:**

మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాల గూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళ ఆది పరాశక్తి అంటారు. అంతే శక్తివంతంగా మహిళలు ఎదగాలి, అన్ని రంగాల్లో రాణించాలి. అలాగే మన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గెలుపులో మహిళల భాగస్వామ్యం కీలకం, మాకు అండగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతీ ఆడపడుచుకి మా ప్రత్యేక ధన్యవాదాలు. ఇలా సామాజిక బాధ్యతతో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు అందరికీ ఎమ్మెల్యే ఎప్పుడూ అండగా ఉంటారని అన్నారు.




# ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరుకానున్న మంత్రి సీతక్క

- అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారితో ఉచిత కంటి శిబిరం
- పది రోజులపాటు మాచారం గ్రామంలో కంటి పరీక్షలు, మెరుగైన శాస్త్ర చికిత్సలు
- అండపల్లి జలంధర్ రెడ్డి బ్రదర్స్ సహకారంతో..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చ్ 8:**

అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ అండపల్లి జలంధర్ రెడ్డి బ్రదర్స్, కుటుంబ సభ్యుల నేతృత్వంలో నీటి నుంచి ఈ నెల 18 వ. తేదీ వరకు ఉచిత కంటి పొర శాస్త్ర శిక్ష శిబిరం ప్రారంభం కానుంది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అటవీ మంత్రి సీతక్క శనివారం ఉచిత కంటి శిబిరానికి హాజరు కానున్నట్లు అనూష ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో దేశంలోనే గొప్ప పేరున్న బడా కాంట్రాక్టర్ జలంధర్ రెడ్డి స్వగ్రామం లో తన నివాసం సమీపాన పది రోజులపాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో రోజుకు 200 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి చికిత్సలతో పాటు మెరుగైన కాట్రాక్స్ సర్జరీ ఆపరేషన్లు చేయబడుతుందని తెలిపారు. ఇప్పటికే తన స్వగ్రామంలో గ్రామానికి బడి, గుడి, రోడ్లు జలంధర్ రెడ్డి సొంత ఖర్చులతో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నారని గ్రామస్తులు హర్షద్వానాలతో వ్యక్తం చేస్తున్నారు. నేడు మండల ప్రజలతోపాటు నియోజకవర్గంలో కంటిచూపుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి వెలుగులు అందించాలని సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుండడంపై గ్రామస్తులు, మండల, నియోజకవర్గ ప్రజలు హర్షద్వానాలు వ్యక్త పరుస్తున్నారు. 9 నుండి 15వ తేదీ వరకు కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి చెన్నై నుండి వచ్చిన వైద్యుల చేత శంకర నేత్రాలయ వారు ప్రత్యేక అంబులెన్స్ లలో శాస్త్రస్తికిస్తాలు చేపట్టనున్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కంటిలో శుక్లాం పోరా ఉన్న వారికి ఉచితంగా మెరుగైన ఆపరేషన్లు చేయబడును అన్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఆపరేషన్ ఐఓఎల్ లెన్స్ తో పాటు కంటి అద్దాలు ఇచ్చి ఉచితంగా మందులు ఇవ్వబడుతయి అని తెలిపారు. ఈ కంటి చికిత్స సేవ క్రీస్తుశయులు అండపల్లి నారాయణరెడ్డి క్రీస్తు శేషులు వద్దే దేవమ్మ గారి జ్ఞాపకార్థంగా నిర్వహించడం జరుగుతుందని అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.





## మహా శివరాత్రి సంద్భంగా ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**దామరచర్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:**

మహా శివరాత్రి సంద్భంగా దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ మీనాక్షీ అగస్తేశ్వర ఆలయం మరియు శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం మరియు మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో దర్శించుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాడపెల్లి ఉత్సవాలకు విచ్చేయు భక్తులు స్నానం చేసేందుకు ఏర్పాటు చేసిన వాటర్ షవర్స్ ప్రారంభించారు. అనంతరం భక్తులకు, మజ్జిగ ప్యాకెట్లు అందజేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బొమ్మగాని ఆదిత్య మృతి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 08:**

పట్టణ కేంద్రంలోని రాత్రి సుమారు 11 గంటల సమయంలో తన అన్న పెండ్లి ఊరేగింపు జరిగిన అనంతరం బొమ్మగాని ఆదిత్య అనే యువకుడు (20) పెట్రోల్ బంక్ వైపు వెళ్తుండగా రాజ్యలక్ష్మి షాపింగ్ మాల్ ఎదురుగా వరంగల్ వైపు నుండి వస్తున్న టు వీలర్ అతను అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టగా ఆదిత్య కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా మృతి చెందినారని మృతుని తండ్రి బొమ్మగాని నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆడపిల్లనమ్మ అంటూ దిగులు చెందకు...

**దామరచర్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:**

ఆడపిల్లనమ్మా అంటూ దిగులు చెందకు ఆడ పులిలా ఈ లోకానికి నువ్వేంటో నిరూపించు. తోటి మహిళల్లో వెలుగులు నింపు నువ్వేంటో ఈ లోకానికి తెలియజెప్పు అని దామరచర్ల మండల ఎం.పీ.పీ నందిని రవితేజ మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అన్నారు.



## తక్షణమే బిఆర్ఎస్‌కి, చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేయాలి

- పార్టీ పదవులకు రాజీనామా చేయని వారిని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారు..
- నేడు టిఆర్ఎస్ పార్టీని మోసం చేసిన వీరు రేపు కాంగ్రెస్ పార్టీని మోసం చేయడంలో సందేహం లేదు..
- పదవుల కొరకు అధికారం ఎక్కడుంటే అక్కడ వాలే వలస పక్షులు
- జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:**

ఇటీవల టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డిలతో పాటు వార్డు కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్, బిజ్జాల మాధవి అనిల్,వారి అనుచరులు పార్టీ పదవులకు కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేయాలని జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూర్ మున్సిపాలిటీ ఆరో వార్డు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం వార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి జడ్పిటిసి అండ్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ తో పాటు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, సీనియర్ నాయకులు దారావత్ జై సింగ్ నాయక్ లు హాజరై మాట్లాడుతూ.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భిక్షతో బిఆర్ఎస్ బీఫాంతో కారు గుర్తు పై గెలిచిన మీకు ఏమాత్రం నైతికత ఉన్న ఆయా పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు. ఆర్థికంగా బలపడి రాజకీయంగా గుర్తింపు వచ్చిన తర్వాత తల్లి లాంటి టిఆర్ఎస్ పార్టీని మోసం చేయడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని కూడా మోసం చేయడంలో సందేహం లేదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేయకుండా వచ్చిన వారిని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. అంతేకాకుండా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని మీకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఆరో వార్డు ముఖ్య నాయకులు మంగళంపల్లి ఆశయ్య, స్వామి రమేష్, అర్వపల్లి సోమయ్య, యాకయ్య చంద్రయ్య, ఎల్లయ్య, వీరస్వామి, వెంకన్న, మధు, యువజన నాయకులు అనిల్, నాగరాజు, ధరావత్ అరుణ్, రాజు, పృథ్వీరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేఎల్ఎన్‌లో మహిళా దినోత్సవం

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక కే.ఎల్.ఎన్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం బి.సి సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ లాయర్ శ్రీదేవి, మహిళా సంఘం నాయకురాలు గాయం రజిత, డాక్టర్ సరిత, డాక్టర్ స్పందన, మల్లీశ్వరి, ఆకుల పరమేశ్వరి, కే.ఎల్.ఎన్ కళాశాల కరస్పాండెంట్ కిరణ్, చేగొండి మురళీ యాదవ్, గుండేబోయిన నాగేశ్వరరావు యాదవ్, దాసరాజు జయరాజు, కొర్ర పిడత సురేష్ యాదవ్, సుంకు శ్రీనివాస్, దారం శ్రీనివాస్ యాదవ్, రాజ్ కుమార్, కల్పన పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వయోవృద్ధులకు స్కూటీలు పంపిణీ..

- ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఉచిత సహాయ ఉపకరణాల ఆర్థిక పునరావాసం పథకం పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని దివ్యాంగులకు వయోవృద్ధులకు స్కూటీలు, ఆర్థిక సహాయ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### నేటి నుంచి పౌర హక్కుల సంఘం

# 50వసంతాల ముగింపు సభలు

- ప్రశ్నించే గొంతుకలకు ఊపా చట్టం అడంకి....
- రెండు రోజులపాటు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ భవన్లో సభలు
- పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు బాలయ్య





**ఉమ్మరి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 8:**

నేటి నుంచి హైదరాబాద్ నడిబొడ్డులో ఉన్న సుందరయ్య విజ్ఞాన్ భవనంలో పౌర హక్కుల సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి విజయవంతం చేసేందుకు తరలిరావాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి జక్కు బాలయ్య గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. ఉప చట్టం ఎవరికి ఉపయోగం అని ప్రశ్నించే గొంతుకలను నోరు మూయడానికి తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా అన్నారు. నాటి మంచి నేటి వరకు మేధావులు ప్రశ్నిస్తే తప్ప మన హక్కులు మనకు దక్కాయన్నారు. హక్కుల కోసం ప్రశ్నించే తత్వం లేకుంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేదన్నారు. హక్కుల పరిరక్షణ బిక్ష కాదు, నాడు మనం అనుభవిస్తున్న హక్కులను ఆనాడు ప్రజలు, మేధావులు, కవులు, కళాకారులు పోరాడి సాధించినవేనన్నారు. అణిచివేతలను ప్రశ్నించడమే పౌర హక్కుల సంఘం నైజాం అని గుర్తుచేశారు. ఎక్కడ అవినీతి జరిగితే అక్కడ పౌరహక్కుల సంఘం నిలబడి హక్కుల కోసం నిలదీస్తుందన్నారు. ముఖ్యంగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో వివక్షకు గురవుతున్న, అదేవిధంగా అణిచివేతకు గురి అవుతున్న దళితుల హక్కుల పరిరక్షణ కోసం, పురుష అహంకారానికి దేశానికి బలవుతున్న మహిళల పరిరక్షణ కోసం, నిలువు దోపిడికి గురవుతున్న కార్మికుల హక్కుల కోసం, మైనార్టీల హక్కుల కోసం ప్రతినిత్యం వెనకడుగు వేయకుండా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలిగే విధంగా పౌరహక్కుల సంఘం పోరాడుతూ ముందుకు వెళ్తుంది అన్నారు. పౌర హక్కుల సంఘం నేడు హైదరాబాద్ నడిబొడ్డులో సుందరయ్య విజ్ఞాన్ కేంద్రం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు ముందుకు వచ్చి విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు బాలయ్య పిలుపునిచ్చారు. సమాన హక్కులు ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని ముందుకు వెళ్తున్న ఎంతో మంది మేధావులను ఉప చట్టం ద్వారా బలి తీసుకోవడం జరిగిందన్నారు. ఇక ముందు ఇలాంటి కార్యక్రమాలకు చమరా గీతం పాడాలని బాలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పౌర హక్కుల సంఘం ఉపాధ్యక్షులు పంబలి బాలయ్య, వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిలు లక్ష్మీనారాయణ, ఉమా శంకర్, వెంకటేష్ లు పాల్గొన్నారు.



## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 08:**

శ్రీ శ్రీధర్ బాబు హేమమాలతి లక్ష్మీ వివాహ దినోత్సవం సందర్భంగా మధిరలో ప్రముఖ వస్త్రాలయం కోనా కలెక్షన్స్ అధినేత ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత శ్రీ కోనా ఈశ్వర్ మరియు కుటుంబ సభ్యులు వారి తల్లి న విజయలక్ష్మి శుక్రవారం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న శ్రీధర్ బాబు కి హేమ మాలతి లక్ష్మీ కి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే సుదర్శన్ రత్నభూషిత అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన కోన కనెక్షన్స్ అధినేత కోన ఈశ్వర్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నందికందిలో రామలింగేశ్వర స్వామి మందిరంలో మహాశివరాత్రి

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి భామిని రఘుపతి**

నంది కంది గ్రామంలోని అతి పురాతనమైన రామలింగేశ్వర మందిరంలో తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వర స్వామి విగ్రహానికి పంచామృతాలతో బిల్వపత్రి పువ్వులు పండ్లు అభిషేకాలు నిర్వహిస్తూ పూజా కార్యక్రమంలో చేపట్టడం జరిగింది. మందిరమంతట ఓం నమశ్శివాయ శంభో శంకర హర హర మహాదేవ శివనామ స్మరణలతో భక్తులు భజన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మాజీ సర్పంచ్ కుందెన రాజు, మాజీ ఎంపీటీసీ పేట శ్రీనివాస్, వర్కల రాజు, తమ్మలి బుచ్చయ్య, శంకర్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా బరిలో

# మాజీ మంత్రి శీలం సిద్ధారెడ్డి మనవడు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 08:**



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా మళ్లీ తెలంగాణ తెరమీదకి రానున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శీలం వారి కుటుంబ సభ్యులు పార్లమెంటు స్థానానికి ఇప్పటికి పాదులు కలుపుతున్నట్లు తెలుస్తుంది సేలం సిద్ధారెడ్డి ఖమ్మం జిల్లా మొట్టమొదట మంత్రిగా ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాతగా అందరి గుండెల్లో ఇప్పటికీ చిర స్మరణీయంగా ఉన్నారు. నేడు అదే కుటుంబము నుండి వారి మనవడు రాజకీయాల్లోకి రాణించాలని వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఓటీ చేయాలని మైదానం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం ఈ పోటీలు కూడా అలాంటి ఇలాంటి పార్టీ నుంచి కాకుండా జర మీదకు మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో తీసుకురావడానికి సిద్ధం అయినట్లు సమాచారం ఖమ్మం జిల్లాలో మళ్లీ వైఎస్ఆర్సిపి జెండ ఎగరనుంది శీలం చెన్నారెడ్డి జిల్లా ప్రజలకు సుపరిచయమైన పేరు గత 25 సంవత్సరాల నుండి న్యాయవాదిగా పేద ప్రజలు బడుగు బలహీన వర్గాలకు అనేక సేవా కార్యక్రమంలో ముందుండి సేలం చెన్నారెడ్డి రానున్న లోక్సభ ఎన్నికల్లో ఖమ్మం వైఎస్ఆర్సిపి నుండి పోటీకి సిద్ధం అయినట్లు ఖమ్మం రాజకీయ వర్గాలలో గుసగుసలు నడుస్తున్నాయి ఖమ్మం లోకసభ ఎన్నికల్లో మళ్లీ వైయస్సార్ బొమ్మ వైయస్ జగన్ అన్న నామస్మరణతో కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ కి పోటీగా వైఎస్ఆర్సిపి బలంగా పోటీలో ఉండే అవకాశం లేకపోలేదు అందుకే వైయస్సార్ మీ నమ్ముకున్న కుటుంబాలు మరలా జగనన్న రాజ్యం రావాలని ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా రాజన్న రాజ్యం కావాలంటే ఒక జగన్మోహన్ రెడ్డి కె సాధ్యం అవుతుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల నాయకులు ఇరుగు జానేసు తదితరుల గ్రామం నాయకులు కోరుకుంటున్నాం.

## పెళ్లిరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్లో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 08:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో పేర్ల శ్రీధర్ బాబు హేమమాలతి లక్ష్మీ గార్ల పెళ్లిరోజు సందర్భంగా కోనా కలెక్షన్స్ కోనా ఈశ్వర్ కుటుంబ సభ్యులు మరియు వారి తల్లి గారైన విజయలక్ష్మి ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన కోన ఈశ్వర్ కుటుంబ సభ్యులకి ధన్యవాదాలు శ్రీధర్ బాబు హేమమాలతి లక్ష్మి గార్లకి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మధిర రెస్క్యూ టీంఆదరణ సేవ ఫౌండేషన్ నిస్సి 9963115303





# సమ్మక్క సారక్క యూనివర్సిటీ భవనాలకు శంకుస్థాపన








- **యూనివర్సిటీ తాత్కాలిక క్యాంపస్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**
- **గిరిజనులకు 35శాతం సీట్ల కేటాయింపు**

**ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 08:**

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణాల భూమి పూజకు ప్రధాని నరేంద్ర మోడీని తీసుకొస్తామని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగులో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సమ్మక్క సారక్క తాత్కాలిక ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. 335 ఎకరాలకు గాను, 50 ఎకరాలు ఇంకా భూసేకరణ జరగాల్సి ఉందని, పూర్తిస్థాయిలో భూసేకరణ పూర్తికాగానే యూనివర్సిటీ భవనాల శాశ్వత నిర్మాణం చేపడతామన్నారు. భూసేకరణ పూర్తికాగానే దేశ ప్రధానిని, రాష్ట్ర ముఖ్యమంత్రిని పిలిచి సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీకి భూమి పూజ చేపిస్తామన్నారు. సమ్మక్క సారక్క సెంట్రల్ యూనివర్సిటీకి హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ మెంటర్‌గా పనిచేస్తుందన్నారు. సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీలో 35 శాతం సీట్లు గిరిజనులకు కేటాయించేలా చూస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల బడ్జెట్లో రూ.900ల కోట్లు కేటాయించిన కేంద్రం వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించాలని నిర్ణయించిందని, అలాగే తాత్కాలికంగా తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలం జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను కేటాయించిందని తెలిపారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఈ ప్రాంతంలో ఉండడం ఈ ప్రాంత వాసులు చేసుకున్న అదృష్టమన్నారు. ఆర్కియాలాజికల్ శాఖ ద్వారా 7 కోట్ల రూపాయలుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వానికి టూరిజం శాఖ ద్వారా 60 కోట్ల రూపాయలు అప్పగించి అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం మేరకు 900కోట్ల రూపాయలు గిరిజన యూనివర్సిటీ ప్రారంభించుకోవడం, అదికూడా దేశ ప్రధాని సమ్మక్క-సారలమ్మ తల్లులతో పేరుతో యూనివర్సిటీ ప్రారంభించడం సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా ములుగు జిల్లా అభివృద్ధికి కేంద్రం సహకరించాలని మంత్రి కోరారు. గిరిజన యూనివర్సిటీలో గిరిజనులకు 35శాతం సీట్లు కేటాయించడం సంతోషమన్నారు. మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అయితే శిలాఫలంలో ఎంపీ కవిత పేరులేకపోవడం, ఉమ్మడి వరంగల్ జిల్లాకే చెందిన అటవీశాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం లేకపోవడం కొంత వివాదస్పదమైంది.



## కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి..

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్/కీసర:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ నియోజకవర్గం కీసరగుట్ట దేవాలయంలో శ్రీశ్రీశ్రీ కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శివరాత్రి రోజు భగవంతుని స్మరించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంచుకోవాలన్నారు స్వామి వారి ఆశీస్సులు కృపా కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు అదేవిధంగా సోలిస్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన పాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ఆకుల మహేందర్, కిషోర్,మహేష్, కిరణ్ నిరంజన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సతుపాటి అక్షాకి రూ.5000లు ఆర్థిక సాయం

- **అందించిన భాగం సేవ ఫౌండేషన్**
- **భాగం సేవ ఫౌండేషన్ తరపున నిరంతరం పలు సేవా కార్యక్రమాలు**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 08:**






భాగం రాకేష్

భాగం సేవా ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినికి ఆర్థిక సాయం అందించారు.ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ రాయనపేట గ్రామానికి చెందిన విద్యార్థిని సతుపాటి అక్షా కి రూ,5000 లు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నిర్వాహక సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా పట్టుదలతో చదువులు కొనసాగించాలన్నారు. ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు తమ వంతు సాయం అందిస్తామన్నారు. దీనిలో భాగంగానే పదవ తరగతి ఉత్తీర్ణతలో మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వబోతున్నామన్నారు. సేవ ఫౌండేషన్ తరపున నిరంతరం పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సేవా నిరతిని చాటుకుంటున్న భాగం సేవా ఫౌండేషన్ సభ్యులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.



## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**శివుడి దర్శనం!చేసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ జయశంకర్ వైస్ చైర్మన్ సంతోషి**

**నేటి ఫోకస్ న్యూస్, మార్చ్ 8:**

మహాశివరాత్రి వేడుకలు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి నాగర్ కర్నూల్ లోని పాత శివాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ జయశంకర్ వైస్ చైర్మన్ సంతోషి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు శివాలయం ప్రాంగణంలో ప్రతిష్టించిన వీర మరకత శివలింగానికి వారు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రమణ శర్మ వారికి హారతి తీర్థం ఇచ్చి ఆశీర్వదించారు అనంతరం గుడి బాగోవులు అడిగి తెలుసుకున్నారు.



## మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి..

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**

సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ బండారు శ్రీనివాస గౌడ్ అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని మూసాపేట మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త కళాధరాచారి అధ్యక్షతన జరిగిన శివపార్వతుల కళ్యాణానికి ఆయనతోపాటు వనపర్తికి చెందిన ప్రముఖ వ్యాపారి ఎస్ ఎల్ ఎన్ రమేష్, కౌన్సిలర్ బ్రహ్మం చారి, రామ్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, శేఖర్, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్ లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన సుశీలమ్మ, అనసూయ లకు శాలువాలు కప్పి పాదాభివందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాధరాచారి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి దాతల సాయంతో అన్నదానం చేయడం శుభ పరిణామమని అన్నారు.

## నాచారం మహంకాళమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

మహాశివరాత్రి సందర్భంగా మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహా శివుని కృప కటాక్షాలు ప్రజలందరి పైన ఎల్లవేళలా ఉండాలని ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ నాచారం డివిజన్ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, మరియు కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,కృష్ణారెడ్డి, భద్రయ్య, రామ్ రెడ్డి, బండారి రఘు, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, నూతల కంటి రాజు పాల్గొన్నారు.





## మహాశివరాత్రి వేడుకల్లో కలెక్టర్ దంపతులు

- అయ్యప్ప ఆలయంలో వీర మరకత శివలింగానికి అభిషేకం
- పూర్ణకుంభ స్వాగతం పలికిన అయ్యప్ప ఆలయ కమిటీ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:

మహాశివరాత్రి వేడుకల్లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వీర మరకత శివలింగానికి వారు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు కలెక్టర్ దంపతులు మొదటిసారిగా ఆలయానికి పూజల నిమిత్తం రావడంతో అయ్యప్ప ఆలయ కమిటీ తరపున వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు రమేష్ సిద్ధాంతి వారి చేత అభిషేకం ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ తరపున వారికి స్వామివారి శేష వస్త్రాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్, ముత్తు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి గోవిందమాంబ కళ్యాణ మహోత్సవం

### తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి కళావతి దంపతుల ఆధ్వర్యంలో

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మార్చి 08:

బ్రహ్మంగారి కళ్యాణం జరిగింది పురోహితులు వజ్రాల రాధాకృష్ణమాచారి చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది. బోనకల్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల నూతన కార్యాలయం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల గౌరవ అధ్యక్షులు వీరభద్ర చారి రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి బోనకల్ మండల ముఖ్య నాయకులు చిట్టిన్నోజు సతీష్ చారి,రావుట్ల లక్ష్మణాచారి,రావుట్ల హరికృష్ణ, చిట్టోజు కృష్ణమాచారి,చిట్యాల రాజయ్య చారి మేడిపల్లి శ్రీనివాస చారి, రుద్రాక్షల మల్లయ్య, నంచర్ల చంటి,వెద్ది రామయ్య చారి,వెంగళ వెంకటాచారి,వేడిద శ్రీనివాసచారి, అనుసూరి వెంకటేశ్వర చారి, చీమకుర్తి పుల్లాచారి పంతంగి సురేష్ నాగాచారి బోనకల్ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెన్నోజు కళ్యాణి, చిట్టోజు దుర్గా ప్రధాన కార్యదర్శి, పంతంగి రమాదేవి కోశాధికారి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### వేయి స్తంభాల గుడి నిర్మాణానికి

# 70ఏళ్లు పట్టింది:కిషన్ రెడ్డి

హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 08:







కాకతీయుల కాలం నాటి వేయిస్తంభాల దేవాలయ నిర్మాణానికి 72ఏళ్లు పట్టింద కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకుని పునఃనిర్మించిన వేయిస్తంభాల దేవాలయం కల్యాణ మండపాన్ని రాష్ట్ర మంత్రులతో ప్రారంభించారు. అనంతరం యాగశాలలో శాంతి హోమ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మధ్యయుగంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేవాలయాలను ధ్వంసం చేశారని తెలిపారు. తుగ్లక్ సైన్యం రామప్ప గుడి నుంచి వరంగల్ కోట వరకు అన్నింటినీ దెబ్బతీసిందని చెప్పారు. తాజాగా పునర్నిర్మాణం చేసిన వేయి స్తంబాల గుడి కల్యాణ మండపంలో 132 స్తంభాలు ఏర్పాటు చేసినట్లు కిషన్ రెడ్డి వివరించారు. దీనివల్లే సంపూర్ణమైన వేయి స్తంభాల దేవాలయం పూర్తయిందని వెల్లడించారు. కాకతీయుల శిల్ప కళా వైభవం అద్భుతమని కొనియాడారు. ప్రాచీన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 2005లో కేంద్ర పురావస్తుశాఖ కల్యాణ మండప పునర్నిర్మాణ మహాఘట్టానికి శ్రీకారం చుట్టింది. దాదాపు 19 ఏండ్ల తర్వాతా తిరిగి భక్తులకు వేయి స్తంభాల కల్యాణ మండపం అందుబాటులోకి వచ్చింది. 2022ఏప్రిల్ 26న రామప్ప టెంపుల్‌కు యూనెస్కో గుర్తింపు పొందిన సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన కిషన్‌రెడ్డి వేయి స్తంభాల ఆలయాన్ని పునరుద్దరణపై హామీ ఇచ్చి మొత్తం రూ.15 కోట్లు వెచ్చించి పనులు పూర్తి చేశారు. 132స్తంభాలు, 100దిమ్మెలు, ఏడు అంచలుగా ఉన్న ఆధార పీఠం, ఐదుల అంచల ఉభయం పీఠం, ప్రదక్షిణ పీఠం మొత్తం 3,200శిలు, శిల్పాలకు నెంబర్లు వేసి వీడదీసి, తిరిగి సాండ్ బాక్స్‌టెక్నాలాజీతో పునర్ నిర్మించారు. 2,540శిల్పాలు తిరిగి వినియోగించగా, దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్త శిల్పాలను వాడారు. దండయాత్రల్లో ధ్వంసమైన భారీ నంది విగ్రహాన్ని కృష్ణ శిలల చూర్ణంతో రసాయన మిశ్రమంతో తోక, చెవులు, కాళ్లను యధావిధిగా అమర్చి సుందరంగా పునర్నిర్మించారు. ఓరుగల్లు నగరాన్ని కాకతీయులు పాలించిన కాలంలో ఒకటో రుద్రుడు కీ.శ.1163లో వేయి స్తంభాల ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. 1,400 మీటర్ల వైశాల్యంలో, శివుడు, కేశవుడు, సూర్యుడు ఒకే దగ్గర పూజలందుకునే విధంగా ఈ త్రికూటాలయాన్ని రూపొందించారు. శిలలపై సప్తస్వరాలు లిఖించడంతో పాటు టెక్నాలజీ పెద్దగా అందుబాటులో లేని రోజుల్లోనే టన్నుల కొద్దీ బరువుండే శిలలతో ఆలయానికి జీవం పోశారు. డంగు సున్నం, కరక్కాయపొడి, బెల్లం, ఇటుక పొడి తదితర మిశ్రమాలతో మొత్తం వెయ్యి స్తంభాలతో వెయ్యేళ్ల వరకు చెక్కుచెదరకుండా కాకతీయుల నిర్మాణ శైలీ సాండ్ బాక్స్‌టెక్నాలాజీతో ఆలయాన్ని నిర్మించారు. పునర్నిర్మాణాన్ని సైతం అదే పద్ధతిలో పూర్తి చేయడం విశేషం.

# దండలు వేయడం కాదు దళిత గుండెలు గెలవాలి!

**దశాబ్దాలుగా దళిత సంఘాల్లో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన! ఘనుడు .ఈ. విజయుడు!**

**ఎమ్మెల్సీ బరిలో మంగి విజయ్**

(నేటి ఫోకస్‌న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్) మార్చ్ 8:

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం శాసనమండలి స్థానం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్ బరిలో ఉన్నాడు మూడు దశాబ్దాలుగా దళిత సంఘాల్లో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మంగి విజయ్ తనకున్న పరిచయాలలో పోటీలో నిలిచేందుకు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యారు నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండే బడుగు బలహీన వర్గాలకు ఈసారి అవకాశం కల్పించే విధంగా ఇటీవలే జరిగిన ఎంపిటిసి సభ్యుల సమావేశంలో తీర్మానం చేయడంతో ఎంపీటీసీల సభ్యుల సంఘం నుండి పోటీలో నిలిచేందుకు ముందడుగు వేస్తున్నట్లు తెలిసింది ప్రధాన పార్టీలు ఎమ్మెల్సీ బరిలో నిలిపేందుకు ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తులను నిలిపే క్రమంలో బడుగు బలహీన వర్గాల నుండి పోటీ చేస్తే తనకు గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నట్లు పలువురితో చర్చించినట్లు తెలుస్తుంది ఉమ్మడి జిల్లాలోని అచ్చంపేట కల్వకుర్తి కొల్లాపూర్ అల్లంపూర్ నాగర్ కర్నూల్ జిల్లాలతో పాటు మనకున్న జిల్లాలలోని జిల్లా మండల పరిషత్ చైర్మన్లు వైస్ చైర్మన్లు జెడ్పిటిసి ఎంపిటిసి సభ్యులు మునిసిపల్ చైర్మన్లు కౌన్సిలర్లతో ఇప్పటికే ఒకసారి సమావేశాలు నిర్వహించారు మొత్తం 1.450 మంది స్థానిక సంస్థల ప్రతినిధులు అండగా . మెజార్టీ ఓటర్లు టిఆర్ఎస్ కు చెందిన వారే ఉన్నారు మంగళవారం కేసీఆర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మధ్య జరిగిన చర్చల్లో భాగంగా మహబూబ్నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని బడుగు బలహీన వర్గాల నాయకులకు సీటు కేటాయించాలని ఆది నాయకత్వాన్ని ఆయన కోరినట్లు తెలుస్తుంది బడుగు బలహీన వర్గాల మహనీయులకు దండలు వేయడం కాదు ఎమ్మెల్సీ ఎంపీ టికెట్లు ఇచ్చి దళిత గుండెలు గెలవాలని ఆయన కోరారు గురువారం ఎమ్మెల్సీ స్థానానికి రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు మంగి విజయ్ వెంట వివిధ మండలాల ఎంపిటిసిలు ఎంపీపీలు ఉన్నారు.

## షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

వనపర్తి సిల్వర్ జూబ్లీ క్లబ్ లో శుక్రవారం ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయని క్లబ్ అధ్యక్షులు సత్యశీలా రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు క్లబ్ సెక్రటరీ కృష్ణారెడ్డి, కాంతా రెడ్డి సోదరులు తమ తల్లిదండ్రులు దివంగత నారమ్మగారి నర్సిరెడ్డి శంకరమ్మ ల జ్ఞాపకార్థం నగదు బహుమతులు భోజన వసతి తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 90 జట్లు పాల్గొన్నాయని ఆయన తెలిపారు. క్రీడల నిర్వహణ సబిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి ఆవుల రమేష్ కోశాధికారి బాదం పాండు కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి శ్రీనివాసులు లక్ష్మీకాంతరెడ్డి తిమ్మారెడ్డి గుట్ట రవి వరప్రసాద్ మన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

